
# పెద్దలు ఏం చేయాలని అపొస్తలులు చెప్పారో దేవుడేర్పరచిన కాపరులు అదే చేస్తారు

పిల్లలకు బోధించేవారు P1b చదివి అధ్యయనం చేయాలి.




"తోటిపెద్దను, క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిని, బయలుపరచబడబోవు మహిమలో పాలివాడనైన నేను మీలోని పెద్దలను హెచ్చరించుచున్నాను. బలిమిచేతకాక దేవుని చిత్తప్రకారము ఇష్టపూర్వకముగాను, దురాభాపేక్షతోకాక సిద్ధమనస్సుతోను, మీ మధ్యనున్న దేవుని మందను పైవిచారణ చేయుచు దానిని కాయుడి. మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులైనట్టుండక మందకు మాదిరులుగా ఉండుడి. ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటము పొందుదురు" *(1పేతురు 5:1-4)*

**ప్రార్థన :** "ప్రియమైన దేవా, నీవు మాకు అప్పగించిన మందను జాగ్రత్తగా సంరక్షించడానికి పెద్దలమైన మాకు సహాయం చేయి. ఆ పనిని డబ్బు కొరకో లేక పెత్తనం చెలాయించడానికో కాక, వారికి అన్ని విషయాలలో మాదిరిగా ఉంటూ వినమ్రతతో పరిచర్యచేసే నాయకత్వాన్ని హృదయ పూర్వంగా అందించడానికి సహాయం చేయి"

**1. కాపరిగా బాధ్యతలు నిర్వర్తించడానికి దేవుని వాక్యంతో సిద్ధపడండి.**

**అపొ.కా.20:17-38లో** తన మాటలను మరియు మాదిరిని అనుసరించి పెద్దలు ఏంచేయాలని పౌలు ఉపదేశించాడో చూడండి.




- పెద్దలు బోధించవల్సిన ప్రదేశాలు *(20వ వచనం)*
- పెద్దలు ఏం ప్రకటించాలి *(27వ వచనం)*
- పెద్దలు ఎందుకు అప్రమత్తంగా ఉండాలి *(28-29వ వచనాలు)*
- తోడేళ్ళు ఎక్కడ కనబడవచ్చు *(30-31వ వచనాలు)*
- ఎఫెసులో ఉన్నప్పుడు తన జీవనం కొనసాగించడానికి పౌలు ఏ విధంగా సంపాదించాడు? *(33-35 వచనాలు)*
- పెద్దలు తమ శిక్షకునిపట్ల ఏ విధంగా ప్రేమ చూపించారు? *(36-38వ వచనాలు)*

**తీతు 1:5-9లో** పెద్దలను ఎన్నుకోవడానికి కారణాలు మరియు వారికుండవల్సిన అర్హత లేమిటో తెలుసుకోండి.

- క్రేతులోని ప్రతి పట్టణంలో తీతు ఏం చేయవల్సి ఉంది *(4-5వ వచనాలు)*
- పెద్దలకుండవల్సిన అర్హతలు *(6-9వ వచనాలు)*

దయచేసి ఇక్కడ ఒక్క నిముషం ఆగి కాపరులకు ఎటువంటి గుణగణాలుండాలని పౌలు సూచించాడో ప్రార్థనా పూర్వకంగా మననం చేసుకొండి. వాటిలో మీరు బాగా అభివృద్ధి పర్చుకోవల్సినవేవో గుర్తించండి.




అధ్యక్షుడు...నిందారహితుడై యుండవలెను...ఆశానిగ్రహము గలవాడునై...ఉండవలెను తీతు 1:7–8; ఎఫెసి 4:11–12లో నాయకులకుండవల్సిన అర్హతలేమిటో చూడండి.

- మీ బోధ విశ్వాసులు ఏం చేసేలా పురికొల్పాలి *(11–12 వచనాలు)*
- మీ నాయకత్వం విషయంలో దేవుని ఉద్దేశం *(13వ వచనం)*
- సిద్ధాంతపరమైన విషయాలలో మీ బోధ యొక్క ఫలితం *(14వ వచనం)*
- విశ్వాసులు మాట్లాడవల్సిన విధానం *(15వ వచనం)*
- విశ్వాసులు ఒకరితో ఒకరు ప్రవర్తిం,వల్సిన విధానం *(16వ వచనం)*

**మత్తయి 18:15–17**లో ఎవరైనా చెడు ప్రవర్తన కలిగి ఉన్నప్పుడు పెద్దలేం చేయాలో తెలుసుకొండి. చెడు ప్రవర్తన కలిగి ఉన్నారని ఎవరి గురించైనా ఫిర్యాదులు వచ్చినప్పుడు పెద్దలు ఏ విధంగా వ్యవహరించాలో చూడండి.

ఏదైనా ఫిర్యాదు వచ్చినప్పుడు దానిపై చర్య తీసుకోక ముందు ఏం చేయాలి?




**2. మీ జతపనివారితో కలిసి వారమతంటి కొరకు కార్యక్రమాలను రూపొందించండి.**

కాపరిగా మీరు మీ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించడానికి సహాయం చేయమని దేవున్ని ప్రార్థించండి.

మీ సహవాసంలో **ఏ పరిచర్యలపై దృష్టినుంచాలో** ముందుగా గమనించి వాటిని అభివృద్ధిపర్చుదానికి ప్రణాళిక తయారు చేయండి.

**సలహాలనిచ్చి నడిపించుట :** తప్పుపట్టి విమర్శిస్తూ దాడిచేసినట్టుగా కాక దారి తప్పిన గొర్రెను సమస్యలలో ఉన్న వారిని తిరిగి పూర్వస్థితికి తేవడానికి ప్రయత్నించండి. 1 కొరింథి.5; గలతి.6:1–2.

**వివాహాలను మరియు కుటుంబ జీవితాలను బలపర్చండి** ఎఫెసి 5:21–6:4.

**ప్రార్థించడానికి** మరియు ప్రతిరోజు వ్యక్తిగత మరియు కుటుంబ ధ్యానమయానికి సమయం కేటాయించడానికి విశ్వాసులకు సహాయం చేయండి. 1 థెస్స.5:17.

**అనారోగ్యంగా ఉన్నవారి కొరకు, అవసరతలో ఉన్నవారి కొరకుమరియు అన్యాయానికి బలైపోయే వారి కొరకు** ప్రార్థించండి ఆది.కా.18:20–33, యాకోబు 5:14–15.

సంఘంలోనూ, ఇతర సంఘాలలోను **అవసరతలో ఉన్నవారికి సహాయం చేయండి.** అ॥కా॥ 6:1–6; గలతి 6:10.

దేవుడు మనకిచ్చిన దాని విషయంలో జవాబుదారులంగా ఉంటూ **ధారాళంగా ఇవ్వాలి.** లూకా 6:38; మత్తయి 25:14–30.

సంఘంలో ఉన్నవారందరు ఐక్యతతో తమకున్న ఆత్మవరాలనుపయోగించి పరిచర్యచేయడానికి తగిన **కార్యక్రమాలను నిర్వహించండి.** 1 కొరింథి.12

సహవాసంలో ఒకరికొకరు మరియు ఇతర సహవాసాలకు పరిచర్యచేయండి. 1 కొరింథి.12; ఎఫెసి.4:11–16; రోమా.12:4–16.

సంఘలోని వివిధ సభ్యుల మధ్య ప్రేమతో కూడిన **సహవాసాన్ని పెంపొందించండి.** రోమా. 12:3-21; 1కొరింథి. 13.

ఒక్క శరీరంగా **ఆరాధించండి.** ప్రభురాత్రి భోజనం కూడా ఆచరిచండి. మత్తయి 26:26-28; హెబ్రీ. 10:25; అపో. కా. 2:40.

**యేసును గూర్చి ఇతరులకు చెప్పండి.** లూకా 24:46-48; అపో. కా. 1:8; 2 తిమోతి 4:5.

యేసు చెప్పిన ఆజ్ఞలన్నింటికి లోబడే **శిష్యులను తయారుచేయండి.** మత్తయి 28:18-20 (ఉదా. అపో. కా. 2:37-47)

**వాక్యాన్ని ఉపయోగించి** విశ్వాసులను వివిధ పరిచర్యలకు సన్నద్ధం చేయండి. 1తిమో. 3:16-17; యాకో. 1:22-26; ఎఫెసి. 4:11-12.

**క్రొత్త సంఘాలను స్థాపించండి**-నిర్లక్ష్యం చేయబడిన ప్రజల మధ్య అపో. కా. 13,14 అధ్యాయాలు.

**అపొస్తలులను తయారుచేసి నిర్లక్ష్యంచేయబడిన ప్రజల వద్దకు** మరియు వాక్యాన్ని అంగీకరించే ప్రజల వద్దకు పంపించండి. మత్తయి 28:18-20; అపో. కా. 1:8;13:1-3.

**క్రొత్త కాపరులు మరియు అపొస్తలులకు శిక్షణనివ్వండి.** మార్కు 3:14; తీతు 1:5; 2 తిమోతి 2:2.

**3. మీ జత పనివారితో కలసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమం తయారు చేసుకొండి.**

పౌలు ఎఫెసు సంఘ పెద్దలతో సమావేశమైన విషయం గూర్చి చెప్పండి. అపో. కా. 20:17-38, మీరు పాఠం 1 భాగం నుండి గ్రహించిన విషయాలపై ప్రశ్నలడగండి.

కాపరులుగా బాధ్యతలు నిర్వర్తించే పెద్దలకుండవల్సిన అర్హతలను **వివరించండి.**

మీ సహవాసంలో అభివృద్ధి పర్చవల్సిన పరిచర్యల విషయంలో మీరు రూపొందించిన ప్రణాళికను **ప్రకటించండి.**

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి యోహాను 10:11-15 మరియు 27-30 చదవండి తన గొర్రెల కొరకు రక్తం చిందించిన మంచి కాపరి యేసు అని వివరించండి. ఆ గొర్రెలం మనమే.

పిల్లలు తాము సిద్ధపర్చిన అంశాలను ప్రదర్శించాలి. కాపరుల అధ్యయనంలో ఏ పాఠం పెద్దలకు బోధిస్తున్నారో అదే సంఖ్యగల పాఠాన్ని పిల్లలకు ఉపాధ్యాయులు కూడా బోధించాలి.

ఇద్దరు లేక ముగ్గురు కలిసి ప్రార్థించండి. ఒకరినొకరు ప్రోత్సహించుకొండి మరియు ప్రణాళికలు తయారుచేసుకొండి.

**కంఠత వాక్యం** యిర్మియా 3:15.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net